
ప్రత్యేక పూజల్లో బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు

ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

కూకట్‌పల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ సంగీత్‌నగర్‌లోని నల్ల పోచమ్మ ఆలయం 25వ వార్షిక వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. ఆయా పూజా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంగళరావు, సత్యం, తూము వేణు, సతీష్‌రెడ్డి, కొమ్ము సత్తయ్య, మేకల రమేష్, గోవింద్‌గౌడ్, దండుగల యాదగిరి, కృష్ణరాజ్‌పుత్, సురేష్, సత్యనారాయణ, కృష్ణవేణి, పుష్పారెడ్డి, రమాదేవి, జ్యోతి, అనిత, రజిత, దిలీప్, భారతమ్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

కేపీహెచ్‌బీకాలనీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అందరూ ఏడాదికి ఒకసారైనా ఆరోగ్య పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు తీసుకోవాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ రంగారెడ్డి జోన్ సీజీఎం ఆనంద్ అన్నారు. కాంటినెంటల్ ఆస్పత్రి సహకారంతో కేపీహెచ్‌బీలోని సీజీఎం కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీజీఎం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అందరికీ ఉద్యోగంతో పాటు ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో ఏదైనా సాధించగలరని, అందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో సైబర్‌సిటీ సర్కిల్ ఎస్ఈ వెంకన్న, కూకట్‌పల్లి డీఈ చక్రవర్తి, కొండాపూర్ డీఈ గరుత్మంతరాజు, 1104 యూనియన్ నాయకులు జేవీ రామ్మోహన్, కాంటినెంటల్ ఆస్పత్రి మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


శిబిరంలో సీజీఎం ఆనంద్ తదితరులు

గాజులరామారంలో ఓపెన్ నాలాల నిర్మాణం

గాజులరామారం, మార్చి 18(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో నీరు రోడ్లపై నిలవకుండా ఓపెన్ నాలాలు నిర్మించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు, కార్పొరేటర్ కాలనీల్లో పర్యటించారు. సోమవారం గాజులరామారం డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో కార్పొరేటర్ రావుల శేషగిరిరావుతో కలిసి జీహెచ్ఎంసీ అధికారులు వర్షాకాలంలో తలెత్తె ఇబ్బందులపై కాలనీల్లో, బస్తీల్లో తిరుగుతూ పరిశీలించారు. ఓపెన్ నాలాలు ఎక్కడెక్కడ అవసరమున్నాయో స్థానికులను అడిగి తెలుసుకొన్నారు. ప్రస్తుతం ఉన్న నాలాలను పరిశీలించారు.


గాజులరామారంలో పర్యటిస్తున్న అధికారులు, కార్పొరేటర్


భ్రమరాంబా మల్లికార్జున స్వామి జాతరలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దూలపల్లిలో మల్లికార్జునస్వామి జాతర

దుండిగల్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లిలో భ్రమరాంబా మల్లికార్జునస్వామి జాతరకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కుటుంబం ఆరోగ్యం, సంతోషం కోసం తెలంగాణ సమాజంలో ఇలవేల్పులను పూజించడం, జాతరలు నిర్వహిస్తారని తెలిపారు. కొంపల్లి మున్సిపల్ ఛైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, వైస్ ఛైర్మన్ గంగయ్య నాయక్, కౌన్సిలర్లు కిరణ్, రవీందర్, శివకుమార్, దేవేందర్‌యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు వెంకటేష్, ప్యాక్స్ డైరెక్టర్లు బూరుగుబావి సత్యనారాయణ, కృష్ణయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, మధుసూదన్‌యాదవ్, మల్లేష్ ఉన్నారు.

ఎర్రకుంట చెరువులో హద్దులు మార్చి సర్వే

నిజాంపేట్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ ప్రగతినగర్ పరిధిలోని ఎర్రకుంట చెరువు సర్వేను అధికారులు కబ్జాదారులకు అనుకూలంగా చేస్తున్నారని, దీని కారణంగా చెరువు భూమి అర ఎకరం కబ్జాకు గురవుతోందని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు. సోమవారం ఎర్రకుంట చెరువులో అధికారులు సర్వే చేశారు. 15వ తేదీన సర్వే అని ముందుగానే నోటీసులు ఇచ్చిన అధికారులు అనివార్య కారణాల వల్ల చెయ్యలేక పోయారు. కానీ సోమవారం ఎవరికీ సమాచారం ఇవ్వకుండా ఉదయం 8.30 గంటలకే వచ్చి సర్వే చెయ్యడం ఏమిటని స్థానికులు ప్రశ్నించారు. డీఐ చూపించిన హద్దుల ప్రకారం 2.48 ఎకరాలే వస్తుందని కానీ, చెరువు స్థలం 3 ఎకరాలు ఉంటుందని, ఆ భూమి ఎందుకు తగ్గిందని ఆకుల సతీష్ ప్రశ్నించారు. కబ్జాకు గురైన చెరువు స్థలాన్ని కాపాడతామని తెలిపారు.


సర్వే చేస్తున్న అధికారులు

వర్షపు నీటి సేకరణపై సమావేశం

నిజాంపేట్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేటర్ విజయలక్ష్మి, 11వ డివిజన్ కార్పొరేటర్ వాకలపూడి రవికిరణ్‌లు వరదలను తగ్గించి, వర్షపు నీటిని సేకరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ రామకృష్ణారావు, రెయిన్ వాటర్ ప్రాజెక్టు వ్యవస్థాపకురాలు కల్పన రమేష్‌లతో సోమవారం సమావేశం నిర్వహించారు. తమకు సంబంధించిన డివిజన్‌లతో పాటు కార్పొరేషన్‌లో భూగర్భ జలాలను మెరుగుపరచడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశంపై చర్చించారు. వర్షపునీటిని సేకరించి ఆర్‌డబ్ల్యూఎస్ సెల్యూషన్‌లను అమలు చేసే విధానం వంటి సమస్యలపై మాట్లాడారు.


జహంగీర్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండి రమేష్, కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్‌లోకి మైనారిటీ అధ్యక్షుడు జహంగీర్

ఓల్డుబోయినపల్లి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లికి చెందిన బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్ సోమవారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. కొన్ని రోజులుగా గులాబీ పార్టీ నేతల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వచ్చిన ఆయన సోమవారం ఓల్డుబోయినపల్లి సీనియర్ నాయకుడు దండుగుల యాదగిరితో కలిసి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌ను కలిశారు. పార్టీలో చేరుతున్న జహంగీర్ అతడి అనుచరులకు బండి రమేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

రెడ్డి కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించండి

బాలానగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రెడ్డి కార్పొరేషన్‌కు 500 కోట్ల రూపాయలు కేటాయించాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెడ్డి కులస్థుల్లో ఎంతో మంది నిరుపేదలు ఉన్నారని, కార్పొరేషన్ ఏర్పాటుతో వారికి ఎంతో మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ఊరుకోవద్దని కోరారు.

చెడ్డీగ్యాంగ్ కోసం గాలింపు

- అప్రమత్తమైన సైబరాబాద్ పోలీసులు
- అది చెడ్డీగ్యాంగ్ పనేనా?

మియాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో చెడ్డీ గ్యాంగ్ ఆదివారం తెల్లవారుజామున సెక్యూరిటీ ఉండగానే భారీ చోరీకి పాల్పడింది. ఏడాది క్రితం చెడ్డీగ్యాంగ్ హల్‌చల్ సృష్టించి భారీ చోరీలు, హత్యాయత్నాలకు పాల్పడిన సంఘటనలు తెలిసిందే.. కాగా ఏడాది నుంచి ఈ గ్యాంగ్ మాట వినబడ లేదు. ఈ నేపథ్యంలో తాజాగా మియాపూర్ న్యూహఫీజ్‌పేట సుభాష్‌చంద్రబోస్‌నగర్ సమీపంలో ఉన్న వరల్డ్ వన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఇద్దరు చెడ్డీ గ్యాంగ్ దొంగలు సెక్యూరిటీ ఉండగానే ఆఫీసులో ఉన్న రూ.8లక్షల నగదును ఎత్తుకెళ్లడం పలు అనుమానాలు కలుగుతున్నాయి. నిజంగా నగరంలోకి చెడ్డీ గ్యాంగ్ ప్రవేశించిందా? చోరీకి పాల్పడి ఉంటే సెక్యూరిటీ అక్కడ ఉండగానే చోరీ ఎలా చేశారనేది తెలియడం లేదు. వాస్తంగా ఈ కార్యాలయంలో స్రాంగ్‌రూమ్ ఉన్నప్పటికీ అందులో డబ్బు భద్రపరచకుండా టేబుల్‌డ్రాలో డబ్బు దాచడం కూడా అనుమానాస్పదంగా ఉంది.


సీసీ ఫుటేజీలో లభించిన చెడ్డీగ్యాంగ్ దొంగలు (ఫైల్)

● గాలింపు చేపట్టిన పోలీసులు

సీసీ ఫుటేజ్ ఆధారంగా ఇద్దరు చెడ్డీ వేషధారణలో ఉన్న వారు స్కూల్ కార్యాలయంలోకి చొరబడి దొంగతనం చేశారని ఆధారాలు ఉన్నాయి. అది నిజంగా చెడ్డీ గ్యాంగ్ పనేనా, లేదా ఎవరైన తెలిసిన వారు చేశారా? దీనిపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. అదేవిధంగా సీసీఫుటేజ్ ఆధారంగా పాత నేరస్తులతో పాటు, చెడ్డీ గ్యాంగ్ నేరస్తులతో పోల్చిచూడటంతో పాటు పోలీసులు గాలింపు చేపట్టినట్లు తెలుస్తుంది. నిజంగా చెడ్డీ గ్యాంగ్ అయితే వారు మరిన్ని చోరీలు చేసే అవకాశం ఉండటంతో పోలీసులు బృందాలుగా ఏర్పడి గాలిస్తున్నట్లు తెలిసింది.

నలుగురు టెన్త్ విద్యార్థులు గైర్హాజరు

బాలానగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): బాలానగర్ మండల కేంద్రంలో టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 గంటలకు పరీక్ష సమయం ఉండగా గంట ముందే విద్యార్థులు తమ తల్లిదండ్రులను వెంటపెట్టుకుని పరీక్షా కేంద్రాలకు తరలివచ్చారు. 9 గంటల నుంచి పరీక్షా పరీక్ష రాసే విద్యార్థుల హాల్‌టికెట్లను పరిశీలించి సెంటర్‌లోకి అనుమతించారు. బాలానగర్ మండల పరిధిలో 1,249 మంది హాజరు కావాల్సి ఉండగా 1245 మాత్రమే పరీక్షకు హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

శేరిలింగంపల్లిలో..

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి మండలంలో టెన్త్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలం పరిధిలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు మొత్తం 5,600 మంది పరీక్షలు రాశారు.

విజేత సూపర్ మార్కెట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు

బిజినెస్ ఎక్సలెన్సీ అవార్డు

మియాపూర్, మార్చి18 (ఆంధ్రజ్యోతి): విజేత సూపర్ మార్కెట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మురకొండ సందీప్‌చౌదరికి హెచ్ఎంటీవీ-2023 బిజినెస్ ఎక్సలెన్సీ అవార్డు లభించింది. సోమవారం ఈ అవార్డును మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా సందీప్‌చౌదరి మాట్లాడుతూ.. 'మానాన్న జగన్మోహన్‌రావు అడుగుజాడల్లో నడుస్తున్నాను. 1999 చందానగర్‌లో తొలి విజేత మార్కెట్ స్థాపించాను. నేటికి 25 సంవత్సరాల విజయోత్సవంలో 109 శాఖలు ఏర్పాటు చేశా' అని అన్నారు. విజేత పేరులో ఉన్న అర్థం ఎంతో గొప్పదన్నారు. కష్టమర్లే దేవుళ్ల అనే సూక్తిని నిత్యం జపిస్తూ 1999లో సూపర్‌మార్కెట్ వ్యాపారంలోకి ఒక అడుగు వేశామని తెలిపారు. తమ కష్టాన్ని నిజం చేస్తూ ప్రస్తుతం 109 బ్రాంచీలతో విజేత సూపర్ మార్కెట్ ఒక బ్రాండుగా నిలిచిందన్నారు. నేడు రజతోత్సవాలు జరుపుకుంటున్నట్టు తెలిపారు. ఈ ప్రయాణంలో సహకారం అందించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందిస్తూ రాబోయే మూడేళ్లలో మరో 21 శాఖలు ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు.


మంత్రుల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మురకొండ సందీప్‌చౌదరి

ఉమెన్‌నర్జీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

రాయదుర్గం, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా సాధికారిత కోసం పని చేస్తున్న ప్రఖ్యాత సంస్థ ఉమెన్‌నర్జీ తెలంగాణ మహిళా అవార్డుల వేడుకను సోమవారం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని యునైటెడ్ తెలంగాణ లోకల్ ఉమెన్స్ అసోసియేషన్ ఫ్రంట్ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పటల్స్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతారెడ్డి, కాంటినెంటల్ హాస్పటల్స్ వైస్ ఛైర్మన్, డయాబెటీస్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ అనురాధారెడ్డి, అగ్రిఇండస్ట్రీయలిస్ట్ సుధారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని సుమారు 300 మందికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గతంలో పోల్చుకుంటే నేడు మహిళలు అన్ని రంగాల్లోనూ ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అతిథులు

వాటర్‌కూలర్ ఏర్పాటు అభినందనీయం

బాలానగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): వేసవిలో పేదల దాహార్తిని తీర్చేందుకు వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు పులి శివకుమార్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్ సొంత నిధులతో సమకూర్చి బాలానగర్ కనక దుర్గా టెంపుల్ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రారంభించారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, మహిళా కాంగ్రెస్ నాయకురాలు పుష్పారెడ్డి, దినేష్‌కుమార్, శేరిసతీష్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాఘవేంద్ర, రమేష్, నళినికాంత్, హుస్సేన్, నయీం పాల్గొన్నారు.


రమేష్‌తో సత్యం శ్రీరంగం, శివకుమార్‌గౌడ్ తదితరులు

రెండు వర్గాల మధ్య వివాదం.. ఒకరికి గాయాలు

బాలానగర్, మార్చి 18(ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ పరిధి ఇందిరానగర్‌లో రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదం దాడులకు దారి తీసింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుడు చెప్పిన వివరాల ప్రకారం.. ఇందిరానగర్ బస్తీలో అభివృద్ధి పేరుతో ఐడీపీఎల్ స్థలాలను కబ్జా చేయడమే కాకుండా బస్తీ సంక్షేమ సంఘం నాయకులు ఒక్కొక్కరు 3 నుంచి 5 ప్లాట్లు సొంతం చేసుకున్నారని ఆరోపిస్తూ ఇందిరానగర్ బస్తీ వాసి బీరగళ్ల శంకర్ ఓ ప్రైవేట్ చానల్‌కు ఆశ్రయించాడు. ఆ చానల్‌లో కొంత మంది నేతల పేర్లను బహిర్గతం చేయడంతో సమస్య మొదలయింది. అదే సమయంలో ఇందిరానగర్ బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తనపై ఆరోపణలు చేస్తావా అంటూ బస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకుడు మార్చి 5న శంకర్, అతని స్నేహితులపై దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో శంకర్‌కు ముక్కుకు, ఒంటికి తీవ్ర గాయాలు కావడంతో కూకట్‌పల్లిలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స కోసం చేరాడు. కోలుకున్న తరువాత (మార్చి 8)న ఆసుపత్రి రిపోర్టులను చూపించి బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఘటన జరిగిన రోజే దాడికి దిగిన కాంగ్రెస్ నాయకులు బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శంకర్ ఫిర్యా దు వీడియోలు, ఫొటోలు మెడికల్ రిపోర్ట్స్ ఆధారంగా పోలీసులు దాడికి పాల్పడిన సదరు వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసినట్లు తెలిసింది. దాడికి పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోండి

తనపై దాడి చేసిన వారిని చట్టరీత్యా కఠిన తీసుకోవాలని ఆయన బాలానగర్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. బాధితుడి వాదన ఇలా ఉండగా బస్తీ సంక్షేమ సంఘం ఎన్నికల నేపథ్యంలో రెండు వర్గాల మధ్య తలెత్తిన వివాదమని కొందరు చెబుతుండడం పలు అనుమానాలకు తావిస్తోంది.


గాయపడిన శంకర్


కళాకారులను సత్కరించిన అతిథులు

శాస్త్రీయ, జానపద కళలు దేశ వారసత్వ సంపద

రవీంద్రభారతి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): శాస్త్రీయ, జానపద కళలు మన దేశ వారసత్వ సంపద అని మాజీ ఎంపీ డా.వేణుగోపాలచారి అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో సృజన ఆర్ట్ థియేటర్స్ 34వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు తెలియజేయాలని, కళలపట్ల ఆసక్తి కలిగించాలన్నారు. విద్యతోపాటు క్రీడారంగాల్లో రాణించాలన్నారు.

కమ్యూనిటీ భవనాన్ని ఖాళీ చేయించాలని నిరసన

కుత్బుల్లాపూర్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి శ్రీనివాసనగర్ బస్తీలోని అక్రమంగా అద్దెకు ఇచ్చిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఖాళీ చేయించాలని గాజులరామారం సర్కిల్ కార్యాలయం ముందు బస్తీ నాయకులు, సీపీఐ నాయకులు బైఠాయించి సోమవారం నిరసన తెలిపారు. అప్పటి అధ్యక్షుడు నర్సింగ్ సదరు కమ్యూనిటీహాల్‌ను అద్దెకు ఇచ్చాడని, దానిని ఖాళీ చేయించి ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలని పలు ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన అధికారులు కమ్యూనిటీ హాల్‌ను ఖాళీ చేయిస్తామని తెలపడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, నాయకులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న ఉమామహేష్, బస్తీవాసులు

అప్పు తీర్చమన్నందుకు హత్య

● కత్తితో పొడిచి చంపిన నిందితుడు

చార్మినార్, మార్చి (ఆంధ్రజ్యోతి): తీసుకున్న అప్పు తిరిగి చెల్లించమని అడిగిన వ్యక్తిని కత్తితో పొడిచి చంపిన సంఘటన మీర్‌చౌక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మీర్‌చౌక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్దౌదిగూడకు చెందిన మొహమ్మద్ వాజీద్ (26) వృత్తిరీత్యా మొబైల్ టెక్నీషియన్. కొన్ని రోజుల క్రితం ఆగాకాలనీకి చెందిన ఈసా అనే వ్యక్తికి రూ.4లక్షలు అప్పుగా ఇచ్చాడు. తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదని మొహమ్మద్ వాజీద్ సోమవారం మధ్యాహ్నం ఈసా ఇంటికి వెళ్లాడు. అక్కడ డబ్బుల విషయమై ఇద్దరు గొడవ పడ్డారు. ఇద్దరి మధ్య మాట మాట పెరగడంతో కోపోద్రిక్తుడైన ఈసా తనవద్ద ఉన్న కత్తితో మొహమ్మద్ వాజీద్‌పై విచక్షణరహితంగా దాడి చేశాడు. తీవ్రగాయాలపాలైన మొహమ్మద్ వాజీద్ అక్కడికక్కడే మృతి చెందాడు. వాజిద్ సోదరుడు ఇబ్రహీం అక్కడికి వచ్చే సరికి వాజీద్ రక్తపుమడుగులో పడి ఉన్నాడు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు

బర్కత్‌పుర: ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గౌలిగూడ ప్రాంతానికి చెందిన ఇంద్రశేఖర్ సోమవారం ఉదయం కాచిగూడ సీసీ షరాఫ్ ఆస్పత్రి సమీపంలో రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో ముషీరాబాద్ డిపోకు చెందిన బస్సు అఫ్జల్‌గంజ్ నుంచి కుషాయిగూడ వెళ్తోంది. రోడ్డు దాటుతున్నా బస్సు ఆపడం లేదని ఇంద్రశేఖర్ బస్సును ఆపి ఆవేశంతో డ్రైవర్ సురేష్‌పై దాడి చేశాడు.

సవాల్‌గా నిలుస్తున్న ఆటిజం

రెయిన్‌బో పిల్లల ఆస్పత్రి డాక్టర్ ప్రతిమగిరి

హైదరాబాద్ సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న ఆటిజం కేసులు సవాలుగా నిలుస్తున్నాయని, వాటిని అధిగమించాలని రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రతిమగిరి పిలుపునిచ్చారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రిలో శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు 'ఆటిజం ఒడిస్సీ' పేరిట జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రెయిన్‌బో చిల్డ్రన్స్ ఆస్పత్రి సీఎండీ డాక్టర్ రమేష్ కంచర్ల జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమగిరి మాట్లాడుతూ.. కొద్ది సంవత్సరాలుగా ఆటిజం కేసుల సంఖ్య స్థిరంగా పెరుగుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటిజం అనేది ఒక ముఖ్యమైన సామాజిక ఆందోళనగా మారిందన్నారు. ఇది పిల్లల విద్య, ఉపాధిలో సవాళ్లను కలిగిస్తుందన్నారు. థెరపీలను పొందటం నుంచి పాఠశాల అడ్మిషన్‌లను పొందడం వరకు అడ్డంకులను అధిగమించటానికి తల్లిదండ్రులు తీవ్రంగా కష్టపడుతున్నారని వివరించారు. ఆటిజం ఉన్న వ్యక్తులు యుక్తవయస్సులోకి వచ్చినప్పుడు, ఎక్కువ మంది నిరుద్యోగాన్ని ఎదుర్కొంటున్నారని చెప్పారు. అంతేకాకుండా, వారు జీవితంలోని వివిధ రంగాలలో వివక్ష, పక్షపాతం ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్‌లోనే దాదాపు మూడు వందలలకు పైగా ఆటిజం థెరపీ సెంటర్లు ఉన్నాయన్నారు. ఆటిజంతో బాధపడుతున్న వ్యక్తుల పట్ల అవగాహన పెంచడానికి, తగిన సహాయం అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. గర్భ నిర్ధారణ జరిగిన నాటి నుంచి మొదటి వెయ్యి రోజుల వరకూ పిల్లల విషయంలో తల్లి సంరక్షణ చాలా కీలమన్నారు. ముందుగానే సమస్యను గుర్తించటం, నిరంతర పర్యవేక్షణ, సమర్థవంతమైన చికిత్స, అందించాలన్నారు. రెండు రోజుల జాతీయ సదస్సులో, ఆటిస్టిక్ వ్యక్తులు తమ జీవితకాలంలో ఎదుర్కొనే వైవిధ్యమైన సవాళ్లపై చర్చించారు. కమ్యూనికేషన్, ఉపాధి అవకాశాలపై వర్క్‌షాప్‌లు జరిగాయన్నారు. తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్, సీఎస్ఆర్ వింగ్ డైరెక్టర్ అర్చన సురేష్ తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ రమేష్

అటెన్షన్.. ఎలక్షన్

(5వ పేజీ తరువాయి)

అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్‌పాటిల్, ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జీహెచ్ఎంసీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సువిధ ఫెసిలిటేషన్ సెంటర్, ఎంసీసీ కంట్రోల్ రూమ్‌ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి సందర్శించారు. ఉల్లంఘన ఫిర్యాదులపై తీసుకునే చర్యలు, కేసుల నమోదు వివరాలను ఈవీడీఎం డైరెక్టర్ ప్ర కాష్‌రెడ్డి వారికి వివరించారు. అలాగే, మరో సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ ఈనెల 23లోగా ఆయుధాలను ఆయా పోలీస్‌స్టేషన్ల లో జమ చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

ఎన్నికల ప్రవర్తన నియామళిని పకడ్బందీగా అమలు చేయాలని హైదరాబాద్, మేడ్చల్ కలెక్టర్లు అనుదీప్ దురిశెట్టి, గౌతమ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేయనున్న సువిధ సెంటర్, మానిటరింగ్ సెల్ గదులను సోమవారం అనుదీప్ పరిశీలించారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గౌతమ్ మాట్లాడుతూ ఆదివారం నుంచే ఎన్నికల వ్యయం లెక్కల్లోకి వస్తుందని తెలిపారు.


బాలానగర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ నవీన్‌కుమార్

కట్టుదిట్టమైన భద్రత: సీపీ తరుణ్ జోషి

లోక్‌సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని సిబ్బందిని రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా సోమవారం డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో వీడియో సమీక్ష నిర్వహించారు. చెక్‌పోస్టుల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

రూ. 1.05 లక్షలు స్వాధీనం

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా నగర వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ట్రై కమిషనరేట్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో కలిసి చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేస్తున్నారు. రెండో రోజు తనిఖీల్లో రూ. 1.05 లక్షల నగదు, రూ. 15.68 లక్షల విలువైన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు.

నేడు డయాబెటిస్ ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్ సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రతి నెలా రెండు రోజుల పాటు ఉచిత డయాబెటిస్ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్ఎన్‌సీ ఆస్పత్రి వర్గాలు సోమవారం ఒక ప్రకటనలో తెలిపాయి. చింతల్ బస్టాప్ దగ్గర ఉన్న తమ ఆస్పత్రిలో మంగళవారం ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

తొమ్మిదో అంతస్తు పై నుంచి పడి కార్మికుడి మృతి

గాజులరామారం మార్చి 18 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణంలో అజాగ్రత్త కారణంగా నిండు ప్రాణం బలయింది. సూరారం పోలీస్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లా బీబీ పేటకు చెందిన గుర్రాల సత్యనారాయణ.(45) సూరారం రాజీవ్ గాంధీనగర్‌లో నివాసముంటూ సూరారం మోడీ బిల్డర్స్ వద్ద పని చేస్తున్నాడు. సోమవారం పనికి వెళ్లిన సత్యనారాయణ గ్రౌండ్ ఫ్లోర్ నుంచి తొమ్మిదో ఫ్లోర్ వరకు ఓపెన్ లిఫ్టులో ఇసుక కంకరను చేరవేశాడు. తొమ్మిదో ఫ్లోర్లో లిఫ్ట్ నుంచి ఇటుకలను తీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. దీంతో సత్యనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు .కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

సమాజ నిర్మాణంలో సగరుల పాత్ర కీలకం: ఎమ్మెల్యే

జీడిమెట్ల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సమాజ నిర్మాణంలో సగర కులస్థుల పాత్ర ఎంతో కీలకమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట సగర భవనంలో మహిళా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రజతోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సగర కులస్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. రానున్న రోజుల్లోనూ తన సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వేణుయాదవ్, సోమేష్‌యాదవ్, కృష్ణగౌడ్, ఆస్కాని మారుతీసాగర్, మహిళా అధ్యక్షురాలు జి.కుసుమసాగర్, శ్రీనివాస్‌సాగర్, ఏ.రాజేష్‌సాగర్, ఆర్.డి.శాంతాసాగర్, సిహెచ్.జ్యోతిసాగర్ పాల్గొన్నారు.

● వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

కలియుగ ప్రత్యక్ష దైవం కరుణ అందరిపైనా ఉండాలని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కోరారు. జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్‌లోని వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన త్రయోదశి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాలయాల సందర్శనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్‌గౌడ్, సమ్మయ్యనేత, నరేందర్‌రెడ్డి, గుమ్మడి మధుసూదన్‌రాజు, కాలే నాగేష్, శ్రీదేవిరెడ్డి పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్